

# ఆపరేషన్ బ్లాక్ కేట్ హంట్

## (అనబడు పిల్లి పురాణం)

### ఓ. ఆర్. ఇంద్ర


సీతకి కోపవొచ్చింది!

ఈ దేశంలో మొగుళ్ళేం కాని పనులు చేసినా సీతలకి కోపం రాదు. అటువంటి మా సీతకి నాపై గట్టిగానే కోపవొచ్చింది. రాదామరి, నెల్లాళ్ళ నుండి చెవినిల్లుకట్టుకుని చెపుతున్నా, చెప్పిన ఆ వొక్క చిన్నపనీ చేయడానికి బద్ధకించి – అలాగే, అలాగే అంటూ కాలక్షేపం చేస్తున్నాను హాయిగా పడక్కుర్చీలో కూర్చుని కథల్రాసుకుంటూ. ఎలాగూ రిటైరయ్యాను గదా, ఖాళీగా ఉండటం కన్నా సమాజానికి కాస్త సాహిత్య సేవచేసి సమాజ రుణం తీర్చుకుందామనే సదుద్దేశ్యంతో కథల్రాయడాని కుపక్రమించా. నా విశాల దృక్పథాన్ని అర్థం చేసుకోలేని సీత నా కథల్ని పనికిమాలిన కథలు అంటుందనేది వేరే సంగతి. కానీ పత్రికల వాళ్ళూ నా కథల పట్ల సీత అభిప్రాయాన్నే సమర్థిస్తూ నా కథల్ని రాకెట్ వేగంతో తిప్పి పంపేస్తున్నా, ఏదోనాటికి తమ తప్పు తెలుసుకుని నా ప్రతిభను గుర్తించకపోరనే ఆశావాదంతో పుంఖాను పుంఖాలుగా రాస్తూనే ఉన్నాను గంటకోసారి టీ సేవిస్తూ. ఇంతా చేసి సీత నన్నేమీ బండలు మొయ్యమన్లేదు. దుంగలూ ఎత్తమన్లేదు. వంటింట్లోకి ఆ నల్లపిల్లిముండ (నిందావాచకానికి స్త్రీవాదులు నన్ను క్షమించెదురు గాక – ఆ పదం మా సీత వాడేదే) దొంగచాటుగా చొరబడి పాలుతాగి పోకుండా, వంటింటి ఊచల కిటికీకి సన్నటి ఇనుపతెర వేయించమని మొత్తుకుంటోంది. అదేమీ పెద్ద పని కాకపోయినా, వచ్చిన చిక్కేవిటంటే – పనిగట్టుకుని బజారుకెళ్ళి ఇనుపతెర కొని వడ్రంగిని తీసుకొచ్చి కిటికీకి అమర్పించడం ప్రాక్టికల్‌గా నా వల్ల అయ్యే పని కాదు. ఆ మాటంటే కాలేజీ ప్రిన్సిపాల్‌గా రిటైరయ్యావ్. ఆ మాత్రం పని చేయించలేవా అంటుంది – అక్కడికి ప్రిన్సిపాల్ పని కిటికీలు బాగు చేయించడమే అన్నట్టు.

పోనీ సమస్యని పట్టించుకోకుండా కాలానికి వదిలేసి చూద్దామా ఓ మాజీ ప్రధాని వర్కింగ్ స్టైల్ లాగ అనుకున్నానుగానీ అదేం కుదిరేలా కన్పించ లేదు. రోజురోజుకీ నల్లపిల్లి ఆగడాలు అసమ్మతివర్గం ఆగడాల్లా భరించలేని స్థితికి వచ్చేసాయ్. నా గంటకోసారి టీకీ, ఆవిడ మజ్జిగకీ ఇంట్లో కరువొచ్చేసింది. దౌర్జన్యంగా అనుమతి లేకుండా వంటింట్లోకి చొరబడుతూన్న పిల్లిని మొదట "... ఆ... ఆ... ఇష్... ఇష్... చ్చొచ్చొచ్చో... ఆయ్... హన్నా... ఏదీ, కర్రేదీ..." అనే పెద్దమనిషి తరహా గదమాయింపుల్తో అటకాయించబోయాను. అది వోస్! ఈ మాత్రం తాటాకు చప్పుళ్ళకే బెదిరి వెనక్కి పోతానా అనే పొగరుబోతు చూపొకటి నిర్లక్ష్యంగా విసిరేసి దర్జాగా తనకోసమే దాచబెట్టిన పాలు ఐనట్టు తాగేసి పోతూండటంతో సమస్య తీవ్రతని వంటింటి అధిష్ఠానం సీరియస్‌గా తీసుకుంది (సీరియస్ నాపై).

ఇహ ఇది అదిరింపుల్తో లొంగే మర్యాదస్తురాలు కాదని అర్థమయాకా, అది కనిపించగానే వెంటనే పక్కనవున్న యే వస్తువునో కసిగా దానిమీదకు విసిరేయడం, అది బహునేర్పుగా తప్పించుకోవడం, ఆ విసిరిన వస్తువు మిస్సైల్‌లా వెళ్ళి వంటింట్లోని ఏ పచ్చడి సీసాకో తగిలి భళ్ళున బద్దలవడం జరిగేది. దాంతో అధిష్ఠానం బుగ్గలు నొక్కుకుని, నన్ను ఘాటుఘాటుగా చివాట్లు వేయడం (పి.పి. అట – అంటే పిల్లిని కూడా తరమలేని ప్రిన్సిపాల్‌ట) – ఆ నల్ల పిల్లి ముండ క్యాసీన్‌హై అని నవ్వుకుంటూ పోతూండటంతో నా ప్రిన్సిపాలుడి ఈగో (అదే... అహం 'కారం' లెండి) దారుణంగా దెబ్బతింది. దాంతో సాహిత్యసేవను పక్కనపెట్టి 'ఆపరేషన్ బ్లాక్ కేట్ హంట్'కి శ్రీకారం చుట్టాను. పెద్దపులుల్లాటి రౌడీ పిల్లల్ని లొంగదీసిన నాకు ఈ నల్లపిల్లి వోలెక్కా అని మొదట అనుకున్నాను గానీ, నెమ్మదిగా నేను పిల్లి తెలివి తేటల్ని తక్కువగా అంచనా వేసానని అర్థమైంది. అదేం చోద్యమో గానీ, నా ఎత్తుగడల్ని ముందే దివ్యదృష్టితో చూసేసిన దానిలా అది నా ప్రయత్నాలన్నిటినీ చిత్తుచేసి – వోయ్ పిపి! నా రేంజేవిటో తెల్సిందా అన్నట్టు నా యెదుటే ఠీవిగా తోకెత్తుకు తిరగడం నాకు పుండు మీద కారం రాసినట్లయింది.





నేను వోటమిని వొప్పుకోకపోయినా, సీత నా అపజయాల పరంపరని చూసి – మయసభా మందిరంలో దొంగనీటి మడుగులో బోర్లాపడ్డ కురురాజుని చూసి ద్రౌపది నవ్వినట్టు నవ్వి, తనే వో బ్రహ్మాండమైన ఐడియా చెప్పింది – కరణేశుమంత్రి కదా. అదేమిటంటే – యెలాగో అలా ఆ పిల్లిని పట్టుకుని దాని మీసాల్ని మొదలంటా కట్ చేసేస్తే చాలట! ఎంటెన్నాలాటి దాని మీసాల్తోటే కదా ఆ దొంగముండ మా పాల గిన్నె ఉనికిని పసిగట్టేది. ఆ మీసాల్నే కట్ చేసిపారేస్తే మా పాలగిన్నె సేఫ్! ఎంత సింపుల్ బట్ పవర్‌ఫుల్ ఐడియా! నీ తెలివితేటలకి హేట్సాఫ్ సీతా! కానీ నాలాటి ఆదర్శోత్తమ ప్రిన్సిపాలుడు ఓ పిల్లిని పట్టుకుని దాని మీసాలు గొరగడం తగునా అని ధర్మ సంకటం వచ్చిందిగానీ, సాక్షాత్తూ ఆ శ్రీకృష్ణపరమాత్ముడే దుర్మార్గుడైన బామ్మర్ది రుక్మిని పడదోసి గుండుచేసి మీసాలుగొరిగి గర్వభంగం చేయగాలేనిది, నేను నా పాలగిన్నె సంరక్షణార్థం ఈ దొంగ పిల్లి మీసాలుగొరిగి శక్తిహీనురాల్ని చేయడం తప్పేమీ కాదనిపించింది. కానీ దానిని యెలా పట్టడమనేదే అసలు సమస్య. దూదూ అంటే కుక్క దగ్గరకొచ్చినట్టు ఈ పిల్లిముండరాదే. బుర్ర రాంకీర్తన పాడేస్తానని ముందే గ్రహించేస్తుంది. చాటుగా పిల్లిలా దాక్కుని మాటువేసి పట్టుకోవాలంటే గ్లాడియేటర్ సిన్మాలో గ్లాడియేటర్లు వాడే ఇనుప వలలాటిది కావాలి. కానీ అదెక్కడ దొరుకుతుంది. పోనీ – 'వో మార్జాలచూడామణీ! వొకసారిటు రమ్ము, బుద్ధిగా నీ మీసములు గొరిగింపించుకొని పొమ్ము!' అని అభ్యర్థించి చూస్తేనో అనిపించి అభ్యర్థించినా – అది నావంక కన్నెత్తి కూడా చూడలేదు. దీన్ని పట్టుకోవడంకన్నా రహస్యస్థావరంలో దాక్కున్న బిన్‌లాడెన్‌ని పట్టు కోవడం సులువనిపించింది. యేం చేయాలబ్బా అని బుర్రబద్దలు కొట్టుకుంటోంటే నాకే వో గొప్పైడియా వచ్చేసింది (గొప్పవాళ్ళకే కదా గొప్పైడియాలు వొచ్చేది).

అదేవిటంటే – ఆ పిల్లిముండని పాచికల ఆటలోకి దింపడం. అది గనక వోడిపోతే (యెలాగూ అదే వోడిపోయేలా ఆడతాం కదా) అది మా కొంప వొదిలిపెట్టి పండ్రెండేళ్ళ వనవాసమూ, వో యేడాది అజ్ఞాతవాసమూ చెయ్యాలి. ఇందులో తప్పేం వుంది? పాచికలాడ్డం తప్పని తెల్సీ ధర్మరాజంతటివాడు పిలవగానే యెగురుకుంటూ వెళ్ళి ఆడలేదా? దుర్మార్గమని తెల్సీ కురుక్షేత్ర యుద్ధం మధ్యలో దుర్యోధనుడు ధర్మరాజుని ప్రాణాల్తోపట్టి తెచ్చి తనతో మళ్ళా పాచికలు ఆడేలా చేయమని ద్రోణాచార్యుల వారిని కోరలేదా? పన్నెండేళ్ళ వనవాసం పూర్తయేలోగా పిల్లిముండ జీవితకాలం పూర్తయి టపా కట్టేస్తుందని నా ఐడియా. నా ఐడియాని సీతకి చెప్పగానే, సీత వంటింట్లోకెళ్ళి అట్లకాడ తీసుకొచ్చి నా కుడి చెవిలో దూర్చింది. ఆకాడ సర్‌మంటూ నా యెడం చెవులోంచి బయట కొచ్చేసింది. సీత – మీ అవిడియా భేష్, గో అహెడ్ అంది. ఆ ధైర్యంతో నేను పిల్లముండతో – "వొసే, కాస్త సర్దాగా కాసేపు పాచిక లాడదాం రా, గెలిస్తే గిన్నెడు పాలూ నీవే. నడిచొచ్చే పాలగిన్నెను కాలదన్నుకోకు. ఈరోజు నీకు గ్రహబలం కూడా బావుంది" అని పిల్చాను. పెద్దవాడ్ని పిల్చినందుకైనా మర్యాదకోసమైనా అది రావచ్చుగా. అబ్బే, అది – నీ బోడెత్తులు నాకు తెల్సులే! నేనేం బుర్రతక్కువ వెర్రిధర్మరాజుని కాను నీ షరతుల మీద నీతో పాచికలాడ్డానికి అన్నట్టు ఓ వోర గీర చూపొకటి విసిరి, మొగుళ్ళెదురుగానే ద్రౌపది కోకలాగిన దుష్ట దుశ్శాసనుడిలా అది నా యెదురుగానే గిన్నెడు పాలూ తాగేసి యేం మీసాలు పీక్కుంటావో పీక్కో అనే లెవిల్లో మీసాల కంటిన మీగడ నాక్కుంటూ ఠీవిగా తోకని జెండాలా పైకెత్తి టాటా చెప్తూ పోయింది. నా పాచిక పారనందుకు ఆగ్రహంతో నేను ఆగాగు అంటూ కర్ర పుచ్చుకుని వెంట పడేసరికి అది దొడ్లోని మామిడి చెట్టెక్కేసింది నా వంక గుడ్లురిమిచూస్తూ.

కొమ్ములు తిరిగిన ఎంతోమంది రౌడీ స్టూడెంట్స్ పీచమణచిన నాకు ఈ మార్జాల ధిక్కారాన్నెలాసైచడవో అర్థం కాలేదు. ఒకడి విషాదం మరొకడికి వినోదం అయినట్టు సీత నా మొగధీరత్వాన్ని యెగతాళి చేస్తూ చెంచు లక్ష్మిలా – "చెట్టులెక్కగలవా, వో ప్రిన్సిపాలుడూ పిల్లిని పట్టగలవా?" అంటూ పాట అందుకోవడంతో అవమానభారం పట్టలేక నా సహనం కట్ట తెగిపోయింది. అంతే. ఆ పిల్లముండో – నేనో ఈవాళ తేలిపోవాలి అంటూ మూలనున్న పచ్చడిబండ తీసాను. సీతేనన్ను వారించింది. "నాథా! ఆ పచ్చడి బండని దానిమీదకు విసిరితే ఆ బండ ఇంక నాకు పచ్చళ్ళు చేసుకోడానికి పనికిరాదు. మీ దెబ్బకి అదికాస్తా కపాల మోక్షమై చస్తే మీకు మార్జాల హత్యాపాతకం చుట్టుకుంటుంది – చూస్కోండి" అంది.

ఆలోచించగా సీత చెప్పిందీ నిజమేస్మీ అనిపించింది. పరమేశ్వరుడోసారి బ్రహ్మదేవుడి నాలుగో

తలని తన గోటితో గిల్లి తొలగించినందుకు (అదేం సరసవో!) బ్రహ్మ హత్యాపాతకం చుట్టుకుని, దాన్ని వొదిలించుకోడానికి కైలాసం వొదిలి నానా తీర్థాల్లో మునిగి నానా పాట్లూ పడ్డాడని పురాణాలు ఘోషిస్తున్నాయ్. ఇప్పుడీ పిల్లి కాస్తా నా దెబ్బకి ఛస్తే – పురోహితులు పది కేజీల బంగారంతో బంగారప్పిల్లిని చేయించి, పది కేజీల కందిప్పుతో దానం చెయ్యాలని గోల చేస్తే నా గతేం కాను? పది కేజీల బంగారప్పిల్లిని చేయించడం వరకైతే వోకెయే గానీ పది కేజీల కంది పప్పెక్కడ కొనగలను? తీరా అలా దానం చెయ్యకపోతే – యేప్ఫదివేల సంవత్సరాలో యే కుంభీపాక నరకంలోనో పడి ఈదుతూ వుండాల్సొస్తుందని పిల్లి శాపాలు పెడతారు కాబోలు! ఆ కుంభీ 'పాకం' యెలా వుంటుందో యేవిటో! మాదీ ఫల రసాయనంలా వుంటే వొకె. కాకపోతే సమస్య.

పిల్లి ముండని చంపి ఆ హత్యాపాతకాన్ని మెడకి చుట్టుకోలేనని తేలిపోయింది. పిల్లీ చావకూడదు, అది నా కొంపా వొదిలి పోవాలంటే యేం చేయలబ్బా అని ఆలోచిస్తే – మధ్యేమార్గంగా దాని ఏకాలో విరగ్గొడితే ఇంక ఇక్కడ తన పప్పులుడకవని గ్రహించి నాకొంపొదిలి మరో వీధి వెదుక్కుంటుందనిపించింది. దెబ్బకి దెయ్యం దిగొస్తుంది, ఈ బోడి పిల్లెంత అనిపించి ఆ మధ్యాహ్నమే దాని కాలు విరగొట్టే కార్యక్రమానికి పూనుకున్నాను.

ఆ పిల్లి ముండ మకాం పెట్టిన వంటింటి కిటికీ షేడ్ దగ్గర వో పెద్దస్టూల్, దానిమీద మరో చిన్న స్టూల్ వేసుకుని వోచేత్తో కర్రపట్టుకుని పిల్లిలా చప్పుడే చేయకుండా, నిద్రపోతున్న నక్సలైట్‌ని యెన్‌కౌంటర్ చేసే పోలీసులా స్టూల్స్ యెక్కాను. వెనకనుంచి సీత – ''స్టూలు కదలి కింద పడ్తారేమో, యేకాలో విరగ్గొట్టుకుంటే మిమ్మల్నెత్తుకుని పుత్తూరు తీసుకెళ్ళలేను, జాగ్రత్త! పక్కవీధిలో పిన్నిగారింటికి వెళ్తొస్తాను'' అన్చెప్పి బయల్దేరింది. నేను – రెడీ, త్రీ టూ వన్ అనుకుంటూ కర్ర పైకెత్తాను.

***

సీత నిర్ఘాంతపోయింది!

మర్నాడు మధ్యాహ్నం భోజనాలయ్యాకా కాసేపు ఓ కునుకు తీసి లేచి దొడ్లోకి వచ్చిన సీత నేను చేస్తూన్న పని చూసి నిర్ఘాంతపోయి నోట మాట రాక నా వంక వెర్రిచూపులు చూస్తోంది.

నా చేతిలో ఖాళీ పాల గిన్నె వుంది. నా యెదురుగా కంచంలో నిండుగా పాలున్నాయి. పిల్లీ, దాని నాలుగు కూనలూ కంచం చుట్టూ వొబ్బిడిగా కూర్చుని పాలు తాగుతున్నాయ్.

''హేయ్! ఏమిటి మీరు చేస్తున్న పని!? మీకేమైనా పిచ్చిపట్టిందా?'' నా వంక ఆశ్చర్యంగా చూస్తూ అడిగింది సీత.

''మిమ్మల్నే, మాట్లాడరేం? నిన్న మధ్యాహ్నం నుంచి ఒక్కమాట కూడా మాట్లాడకుండా మౌనంగా ఉన్నారు! ఏమైంది మీకు? పాలన్నీ తీసుకొచ్చి పిల్లులకి పోయడం యేవిటి? సందేహం లేదు. మీకు పిచ్చెక్కింది. మీ వంశంలో మగాళ్ళకి అరవయ్యో యేట పిచ్చెక్కుతుందటకదా. వోరి దేవుడా! పదండి పిచ్చాసుపత్రికి''.

''నాకు పిచ్చి ఎక్కలేదు సీతా. ఇప్పటిదాకా పట్టిన పిచ్చి దిగిపోయింది''. తాయితీగా చెప్పాను. సీత నా వంక అనుమానంగా చూసి వంటింట్లోంచి అట్లకాడ తీసుకొచ్చి నా చెవిలో దూర్చబోయింది. సీత ప్రయత్నాన్ని వారించాను. ''ఇంక అట్లకాడ ఇటు నుంచి అటు దూరదు సీతా. నిన్నటి వరకు మోకాళ్ళలోనే వుండిపోయిన మెదడు నిన్ననే దాని స్వస్థానానికి చేరింది''.

సీత నావంక అయోమయంగా చూసింది. కుర్చీ తెచ్చుకుని కూర్చో, విషయం చెపుతానన్నాను. సీత కుర్చీ తెచ్చుకుని ఎదురుగా కూర్చుంది ఆత్రంగా.

''నిన్న ఆ పిల్లి కాలొకటి విరగొట్టి తరిమేసి దాని పీడ వొదిలించుకోవాలనే సంకల్పంతో కర్రపుచ్చుకుని స్టూల్ ఎక్కాను కదా. అక్కడవరకూ నీకు తెలుసు.

అప్పుడా పిల్లి కూనలకి పాలిస్తోంది. కూనలకి వొళ్ళప్పగించి పడుకుని, అవి కిందా మీదా పడి తొక్కుతూ జువుకూ జువుకూ పాలు తాగుతూంటే, అది ధ్యానంలో నిమగ్నమైన యోగినిలా కళ్ళు మూసుకుని కూనలకి స్థన్యమివ్వడంలోని అనిర్వచనీయమైన సుఖాన్నీ తృప్తినీ అనుభవిస్తోంది. నేను ఎంతమాత్రం ఊహించని ఆ దృశ్యాన్ని అలా చూస్తూ చేష్టలుడిగి నిల్చుండిపోయాను. అలా చూస్తోంటే ముప్ఫై యేళ్ళ క్రితం నువ్వు తొలిసారి మాతృమూర్తివై నీ బిడ్డకి పాలిస్తున్నప్పుడు కొంటెగా కొంచెం చాటుగా కళ్ళింతింతలు చేసుకుని చూసిన అపురూపదృశ్యం – అరమూతలు పడ్డ నీ కళ్ళు, నీ ముఖంలో ఒక అనిర్వచనీయానందం, తృప్తీ గుర్తకు వచ్చింది. ఆ సంతృప్తీ, సుఖం బిడ్డలకి పాలిచ్చే ఏ ఆడ జీవికైనా ఒకటే కాబోలు అనిపించింది. జీవజాతులు వేరైనా, ఆడతనం, మాతృత్వం ఒకటే అనిపించడంతో నాలో ఎక్కడో తప్పు చేస్తున్నానన్న భావన మొదలై నిలువెల్లా చుట్టేసింది. నోరులేని ఆ పిల్లి కొన్నిరోజులుగా తన పిల్లల రక్షణ, భద్రతకోసం, వాటి ఆహారం కోసం పడ్తూన్న తాపత్రయం గుర్తుకొచ్చింది. ఆ క్షణంలో మనుషులకైనా, పిల్లులకైనా, ఆ మాటకొస్తే యేజీవికైనా జీవితం ఒక్క లాటిదే – తిండికోసం, రక్షణకోసం, బతుక్కోసం చేసే ఆరాటాలూ, పోరాటాలూ, వ్యూహాలూ ఒక్కలాటివే అనిపించడంతో నాలో ఏవేవో ఆలోచనలు సుడులు తిరగడం మొదలైంది.

నా అరలీటరు పాలని ఆ పిల్లికి దొరక్కుండా దాచుకోవాలని నా తాపత్రయం. నేను దాచుకున్న పాలని ఎలాగైనా తాగిపోవాలని దాని తాపత్రయం. నిజానికి ఆ పాలు ఎవరివి? మా ఇద్దరివీ కాదు. గడ్డీ గాదాన్ని పాలుగా మార్చుకుని తన దూడ కోసం పశువు తన పొదుగులో భద్రంగా దాచుకున్నవి. మనం ఆ దూడ నోరుకట్టి, ఆ పశు



## ముద్దుగుమ్మల మధ్య పోరాటం...

స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు రావడం ఎంత కష్టమో, దాన్ని నిలుపుకోవడమూ అంతే కష్టం! దాని కోసం ఏమైనా చేయాల్సిందే! ఎవరితోనైనా ఫైట్ చేయాల్సిందే! టాలీవుడ్‌లో టాప్‌రేంజ్‌లో ఉన్న ముగ్గురు ముద్దుగుమ్మలు ఇప్పుడు చేస్తున్న పని అదే! 'అరుంధతి'తో అనుష్క, 'మగధీర'తో కాజల్, 'ఏమాయ చేసావె'తో సమంత ముగ్గురూ ఓ రేంజ్‌కి వెళ్ళిపోయారు. నెంబర్ వన్ పొజిషన్ దక్కించుకోవడానికి ఎవరి స్టైల్‌లో వారు ప్రయత్నాలు చేశారు! పోటీ పడ్డారు. నిన్న మొన్నటి దాకా ట్రయాంగిల్‌గా సాగిన ఈ పోటీ ఇప్పుడు రెండు వర్గాలుగా అయ్యింది. ఎలా అంటే...

'ఖలేజా'తో తనకు తిరుగులేదని నిరూపించుకోవడానికి అనుష్క, 'బృందావనం'తో అనుష్కని దిమ్మతిరిగేలా చేయాలని కాజల్, సమంతలు పోటీ పడుతున్నారు. పై సినిమాలు విడుదలైతే తప్ప ఎవరి దిమ్మ తిరుగుతుందో?ఎవరు నెంబర్ వన్ సింహాసనాన్ని అధిష్ఠిస్తారో తెలియదు. మొత్తానికి రాబోయే దసరా, హీరోయిన్లకు పెద్ద పరీక్షే పెట్టబోతోందని పరిశ్రమలోని వారంటున్నారు.

వుని గుంజకి కట్టి బలవంతంగా దాని పాలు పిండు కుంటున్నాం. మన దౌర్జన్యానికి నిరసన తెలియచేయడం ఆ అమాయిక పశువుకి తెలియదు. అలా పశువు నుండి దోచుకుని దాచుకున్న పాలని తాగి పోతున్నందుకు ఆ పిల్లిని దొంగముండ అని తిడుతున్నాం. మరి తన దూడ కడుపు మాడ్చి తన పాలని స్వంతం చేసుకుంటున్న మనిషిని ఆ పశువు ఏమని తిట్టాలి?

పాలకోసం పిల్లి వంటింట్లోకి చొరబడకుండా కిటికీలకి ఇనపతెరలు బిగిస్తున్నాం. మన లాగే పశువులూ వాటి పాలు మనం పిండుకోవడానికి వీలు లేకుండా పొదుగు చుట్టూ ఇనుప తెరలు బిగించుకుంటే? ఈ భూమ్మీదున్న జీవకోటిలో మనిషే జూనియర్. పశువులూ, కోతులూ, కుక్కలూ, పిల్లులూ అన్నీ మనిషికి సీనియర్సే. తనని త్రోసిరాజని తన జూనియర్‌కి ప్రమోషనిస్తే అన్యాయమని కోర్టు కెక్కే మనిషీ, ప్రకృతిలో తన సీనియర్స్‌ని ఏ మాత్రం గౌరవిస్తున్నాడు? భూమిపై ఎన్నివేల జీవ జాతులున్నా మనిషికి సన్నిహితంగా ఆత్మీయంగా దగ్గరకొచ్చేవి కుక్కలూ, పిల్లులే. కానీ వాటి పట్ల మనం ఎలా ప్రవర్తిస్తున్నాం? దొడ్లోకి కుక్క చొరబడితే ఛీఛీ అని తరిమి కొడతాం. పిల్లి చొరబడితే దానిమీద ఏదొకటి విసిరేస్తాం. జంతువుల అందమైన బొచ్చుకోసం, కొమ్ములకోసం వాటిని నిర్దాక్షిణ్యంగా సజీవంగా వధిస్తాం. సాటి జీవుల పట్ల మనిషి ఎంత స్నేహశీలి! ఎంత భూత దయ!

ఇలా ఎన్నడూ రాని ఆలోచనలు నన్ను ముప్పిరి గొంటూంటే నా చేతిలో కర్ర జారిపోయింది. అనుకోకుండా వచ్చిన ఆ చప్పుడుకి ఉలిక్కి పడి కళ్ళు తెరిచిన పిల్లి ఎదురుగా యముడులా నిలబడ్డ నా వంక చూసింది. ఒక్కసారిగా దాని కళ్ళల్లో చెప్పరానంత ప్రాణభయం! కొట్టి చంపేస్తానని భయం! పారిపోవాలనే ఆత్రం! పాలు తాగుతూన్న కూనల్ని వొదిలి తన ప్రాణం రక్షించుకోవాలా? పారిపోతే తన కూనల్ని ఏం చేస్తానో అని భయం! తన ప్రైవసీకి భంగం కలిగించాననే బాధ క్రోధం! నాపై తిరగబడదామంటే దాని శక్తి చాలదు. ఏం చెయ్యాలి? పారిపోవడమా – పోరాడటమా? నారింజ కాయంత దాని తలలో, మెరిసే దాని కళ్ళల్లో భయం, బాధ, క్రోధం, కూనలు పాలు తాగుతున్న సమయంలో నాపై దాడా, సిగ్గులేదూ అనే ఛీత్కారం, అసహ్యం – ఒక్కసారిగా ఎన్ని భావోద్వేగాలు! అది నన్ను అలా అసహ్యం నిండిన కళ్ళతో చూస్తుంటే నన్ను గిల్టీ ఫీలింగ్ కమ్మేసింది. అంత సిగ్గుపడ్డ క్షణం నా జీవితంలో మరొకటి లేదు సీతా. నిన్నేమీ చేయను. భయపడకు అని దానికి చెప్పాలనిపించింది. కానీ ఎలా? నేను మారాను, పాలు కుడుస్తూన్న పసి కూనల తల్లిమీద కర్ర విసిరే నీచుడ్ని కానని ఆ పిల్లికెలా చెప్పాలో దశాబ్దాల తరబడి పిల్లలకి పాఠాలు చెప్పిన నాకర్థం కాలేదు. ఏం చేయాలో తెలియక దానివంక స్నేహ పూర్వకంగా, దయగా చూడటానికి ప్రయత్నించాను. కానీ అప్పటివరకూ కనబడిన ప్రతీసారీ తనపై కర్ర విసిరిన నన్ను ఇప్పుడు తనకేమీ హాని చేయబోవడం లేదని విశ్వసిస్తుందా? నా చూపులోని తేడాని గమనిస్తుందా? నన్ను క్షమించ లేవూ అనే పెదవులు దాటని నా క్షమాపణని అంగీకరిస్తుందా? అనుమానంతో కళ్ళార్పకుండా నా వంక అదీ, మరేం ఫర్వాలేదనేలా దానివంక నేనూ అలా ఎంతసేపు చూస్తుండిపోయామో తెలీదుగానీ, చివరకు నేను తనకేమీ కీడు చేయబోవడం లేదని గ్రహించినట్టు కళ్ళు మూసుకుని తలవాల్చింది. నాకు హమ్మయ్య అనిపించింది. దానికీ, నాకూ నెల్లాళ్ళుగా సాగుతూన్న సుదీర్ఘ యుద్ధం సమాప్తి అయినట్లనిపించింది.

అదే సమయంలో అప్పటివరకూ నోరులేని ఓ అల్పజీవి పట్ల నేను ప్రవర్తించిన తీరు నాకే వెగటు అన్పించింది సీతా. విద్యాధికుడ్నీ, సంస్కారవంతుడ్నీ అని లోకమూ, నాకు నేనూ అనుకునే నాలో ఇంత హింసాత్మక స్వభావమూ, క్రూరత్వమూ ఎలా చొరబడ్డాయా అని విస్తుబోయాను. ఏమిటి నేను చేయబోయిన పని? ఆరు నెలలు బస్కీలు తీసి మూలనున్న ముసలమ్మని కొట్టినట్టు ఓ పిల్లిమీద నా ప్రతాపం చూపబోయాను. ఎందుకు ఎలా చేసానీ తప్పుడు పని అని నాలో అంతర్మథనం మొదలైంది. ఆలోచిస్తే కొంచెం కొంచెం అర్థమైంది. నాకే తెలియకుండా నాలో పేరుకుపోయిన కోపం, కసీ, ప్రతీకారేచ్ఛా నన్నీ తప్పుడు పనికి పురిగొల్పాయి. నా కోపం, కసీ ఈ పిల్లి మీద కాదు. లంచం ఇవ్వడానికి నిరాకరించినందుకు న్యాయంగా నాకు రావలసిన ప్రమోషన్ నాకు రాకుండా అడ్డుపడిన నాపై ఉన్నతాధికారిని ఏమీ చేయలేకపోయాను. మనసులో తిట్టుకోవడం తప్ప. లంచం ఇవ్వ నందుకు అన్యాయంగా ఇంటి పన్ను ఏడు రెట్లు పెంచిన మున్సిపాలిటీ అధికారిని ఏమీ చెయ్యలేక పోయాను పళ్ళు నూరుకోవడం తప్ప. నా వాదన వినకుండానే నా కేసు కొట్టేసిన (అ) న్యాయమూర్తిని అసహ్యించు కోవడం తప్ప ఏమీ చేయలేక పోయాను. సహాయం చేస్తానని వాగ్దానం చేసి వోటేయించుకుని ఆపైన ముఖం చాటేసిన ప్రజాప్రతినిధిని కాలర్ పట్టి నిలదీయలేకపోయాను వాడి చుట్టూ ఉండే కార్యకర్తలనబడే గూండాలని చూసి జడిసి.

నిత్యం లేచింది మొదలు పడుకునేదాకా లెక్కలేనన్ని మోసాలకీ, దౌర్జన్యాలకీ, దోపిడీకీ గురవుతున్నా, ఈ దుర్మార్గుల్ని ఏమీ చెయ్యలేని నిస్సహాయత, వాళ్ళమీద కర్ర ఎత్తలేని నా అశక్తత పట్లా క్రోధం, కసీ, నా గుండెల్లో పేరుకుపోయి అత్తమీద కోపం దుత్తమీద చూపినట్టు నాకు లోకువైన ఓ అల్పప్రాణి మీద కర్ర ఎత్తేలా చేసాయి. నా ఆత్మగౌరవాన్ని హరించే ఈ దుష్టవ్యవస్థ మాడు పగలగొట్టడం చేతకాక నాలుగు పాల చుక్కల కోసం నా కొంపని ఆశ్రయించిన పిల్లిమాడు పగలకొట్టబోయాను, నా చదువూ వివేకం యేగంగలో కలిసాయో!

ఆ పిల్లి తన కూనలకి హాని చేస్తాననుకుని బుస్ మంటూ మీదకురికి గుడ్లు పీకేస్తా జాగ్రత్త అన్నట్టు నా వంక క్రోధంగా చూసింది. తన జోలికొస్తే తిరగబడక పోయిన పిల్లిపాటి చెయ్యలేకపోయాను. నా పిహెచ్‌డి చదువూ, ఆరడగుల ఆకారం, సూటు బూటూ, నా ప్రిన్సిపాల్ హోదా ఏవీ అన్యాయాన్నీ దౌర్జన్యాన్నీ ఎదుర్కొనే సాహసాన్నివ్వలేక పోయాయి. సహనం, క్షమా మనుషులుకి ఉండాల్సిన సద్గుణాలే కావచ్చు. కానీ అన్యాయాన్నీ అవినీతిని దౌర్జన్యాన్నీ భరించే సహనం, క్షమామాత్రం చెరుపునే చేస్తాయి. దౌర్జన్యకారులకవి ప్రోత్సాహకాలే అవుతాయి. దౌర్జన్యం పట్ల క్షమ ఎంతమాత్రం క్షంతవ్యం కాదు.

మానవ సుఖజీవనానికి కార్లూ విమానాలూ కంప్యూటర్లూ కనిపెట్టడానికి కావలసిన వైజ్ఞానిక జ్ఞానం వేరు. మనుషులు మనుషులుగా ఆత్మగౌరవంతో హుందాగా బతకడానికి కావలసిన సామా


ఈడు... జోడు ... అందం... ఐశ్వర్యం
కళ్యాణం ... కాకతీయ!

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక,
అమీర్‌పేట్, హైదరాబాద్. 500 073.
ఫోన్స్: 040-23747777 , 9391999999



FREE online Registration & Free search
www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

| | |
|---|---|
| అమీర్‌పేట | నెల్లూరు |
| కూకట్‌పల్లి | తిరుపతి |
| దిల్‌షుఖ్‌నగర్ | కర్నూలు |
| విజయవాడ | (చెన్నయ్) టి.నగర్ |
| గుంటూరు | బెంగుళూర్ |
| తెనాలి | సేలం |
| విశాఖపట్నం | మధురై |
| రాజమండ్రి | వెల్లూరు |
| కాకినాడ | తిరుచి |
| ఖమ్మం | పాండిచ్చేరి |
| ఒంగోలు | ఈరోడ్ |
| | ఏలూరు |

చెన్నయ్ (అన్నానగర్), చెన్నయ్ (పోరూర్), (చెన్నయ్) తాంబరం, జయానగర్, కోయంబత్తూరు.

జిక జ్ఞానం వేరు. వైజ్ఞానిక జ్ఞానం లేకపోయినా మనిషి వందల తరాలు బాగానే బతికాడు. కానీ సామాజిక జ్ఞానం లేకుండా బతకడం చాల హేయం సీతా. తరతరాలుగా మన పెద్దలు ఆత్మ జ్ఞానమే జ్ఞానం అనే అందమైన అబద్ధాన్ని మనము ఖాన ముసుగువేసారు. ఆ ముసుగు తొలగి సామా జిక జ్ఞానమే మనిషికి కావలసిన జ్ఞానమనే సత్యం తెలిసేసరికి షష్టిపూర్తి వయసు వచ్చేసింది. నాకి ప్పుడు అనిపిస్తూంది. అధ్యాపకుడుగా మూడున్నర దశాబ్దాలు పిల్లలకి పాఠ్యపుస్తకాల్లో ఉన్న పనికిరాని పాఠాలు చెప్పానే కానీ; మన బతుకుల్ని మన చేతు ల్లోంచి లాక్కుని వాళ్ళకి ఇష్టం వొచ్చినట్టు వాళ్ళ అవసరాలకి అనుగుణంగా తోలుబొమ్మలా ఆడిస్తూ శాసించే దుష్టవ్యవస్థల్నీ, వాటిని కాపాడే దుష్టశక్తుల్నీ సమూలంగా నిర్దాక్షిణ్యంగా ముట్టుబె ట్టడమే చదువుల పరమార్ధమని చెప్ప (లే)క పోవడం నా ఘోరమైన తప్పు, అసమర్ధతా సీతా. రేపటి పౌరుల్ని మండే సూర్యుల్లాకాక సామాజిక శాస్త్ర అజ్ఞానులుగా, నిష్క్రియా పరులుగా, గోడ క్కొట్టిన పిడకల్లా తయారుచేసే నాలాటి అసమర్ధ అధ్యాపకులు ఈ దుష్టవ్యవస్థ కొనసాగుతుండటా నికి ఓ కారణం. ఈ వ్యవస్థకి కావలసిందీ నాలాటి అసమర్ధ అధ్యాపకులే. అందుకే నా సేవలకి మెచ్చి ఉత్త (మో)పాధ్యాయ అవార్డ్ ఇచ్చింది సీతా. అజ్ఞా నంతో దాన్ని చూసుకుని చాలా మురిసిపోయాను.


గతంలో మానవ సమాజం ఉమ్మడిగా సంపా దించిన ఆహారాన్నీ, వస్తు సంచయాన్నీ నాదీ-నీదీ అనే తేడా లేకుండా అందరూ సమానంగా పంచు కుని అనుభవించి ప్రశాంతంగా జీవించిన కాలమొ కటి ఉండేదని చరిత్ర చెపుతోంది. అక్కడనుండి కొన్ని వేల సంవత్సరాల అభివృద్ధీ, నాగరికతలూ, నూతనావిష్కరణల తరువాత ఇప్పుడెక్కడున్నాం? గుట్టలు గుట్టలుగా అంతులేని సంపదల్ని పేర్చు కుంటూ విలాసభోగ జీవితంలో కొంతమంది ఒక వైపు - నిత్య దరిద్రం, ఆకలిచావులు, ఆత్మహత్యల్తో చాలామంది మరోవైపు! అరవింద మహర్షిలాటి వాళ్ళు మానసిక చైతన్యంతో తొణికిసలాడే దివ్య మానవుడి ఆవిర్భావాన్ని కలలుగంటే, చివరికి మనం సృష్టించుకున్నది కరడుగట్టిన దురాశా - స్వార్ధాల కబంధ హస్తాల రాక్షసుడ్ని. వీడి పుట్టు కలో అమాయకులం అని ఫోజు కొట్టే మన పాత్ర కూడా వుంది సీతా. మనలో హృదయం, జాలి, కరుణ, మానవత్వం, సామాజిక బాధ్యతా ఎక్కడు న్నాయ్?

ఎండిన డొక్కల్తో నగ్నదేహాలతో అస్థిపంజరా ల్లాటి చిన్నపిల్లల్నీ, పాల చుక్కలకి నోచుకోక ఆకల్తో యేడ్చే పసిపిల్లల్నీ వెంటేసుకుని దీనంగా అడు క్కునే బిచ్చగత్తెల్ని విదిలించుకుంటూ గుడిలోకి వెళ్ళి మన పిల్లల చదువులు, ఉద్యోగాలు, ప్రమో షన్లు, వ్యాపారాల్లో లాభాలు, సకల సంపదలు, అష్ట ఐశ్వర్య సిద్ధికోసం టన్నుల కొద్దీ పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళూ, పళ్ళరసాల్తో దేవు ళ్ళుని అభిషేకించే పరమ భక్తులం! వెండి బంగా రాల్నీ, కరెన్సీ కట్టల్నీ హుండీల్లో వేసి మిగిలిన చిల్ల రని బిచ్చగాళ్ళకు ఉదారంగా విసిరేసే పరమ ధర్మా త్ములం! మన కడుపులో చల్ల కదల కుండా వుంటే చాలు ఎన్ని నీతులైనా వల్లిస్తాం - సాటి మనిషి పట్ల సాంఘిక బాధ్యతను స్వీకరించడం తప్ప. స్వార్ధం తప్ప మనకేం తెల్సు సీతా?

నా స్వార్ధమేచూడు - పిల్లిపాలు తాగితే తాగింది. పోనీలే అనుకో వచ్చుగా. అలా అనుకోలే కపోయాను. 'నా' పాలు అదెందుకు తాగెయ్యాలి అని గింజుకుపోయి కర్ర పుచ్చుకుని వెంటపడ్డాను. పాతరాతి యుగంలో సూదిగా చెక్కిన కర్ర పుచ్చు కుని ఆహారం కోసం వేటాడుతూ జంతువు వెన కాల పరుగెత్తిన ఆదిమ మానవుడికీ, ఇంచుమించు అదే పని చేయబోయిన ఈ పిహెచ్‌డి ప్రిన్సిపాలు డికీ తేడాఏముంది - వస్త్రధారణలో తప్ప. ఈ 'నా' తోనే వచ్చింది చిక్కంతా. అన్ని స్వార్ధాలకీ, అహం కారాలకీ మూలం అదే. ఈ 'నా'ని తొలగిస్తే నేనూ ఆ జంతువూ ఒకటే. కానీ ఈ 'నా'ని తొలగించడం ఎంతకష్టం. స్వార్ధమూ అహంకారమూ పుట్టకతో వచ్చిన కర్ణుడి కవచకుండలాల్లాటివి. బలవం తంగా పెకలిస్తే గానీ వదిలిపోవు. యే జీవి ఐనా తనలాటిదే అనే భావానికి మనసులో ఒకసారి చోటిస్తే మనిషికే కాదు యే జీవికీ హాని తలపె ట్టలేం. కానీ జరిగేదేవిటంటే సీతా, అటువంటి దయార్ద్రభావాలే మనలో చొరబడకుండా మనసు తలుపులు బిడాయించుకుని బతుకుతాం - అదే నాగరికత అయినట్టు. అందుకే బతుకుల్లో ఇన్ని పరాయి తనాలు. వీధిలోంచి ఇంటికి రాగానే కాళ్ళ కడుక్కుని కాళ్ళకంటిన దుమ్మూ ధూళీ వదిలించు కున్నట్టే, ప్రతీరోజూ మనసునోసారి ప్రక్షాళనం చేసు కోపోతే స్వార్ధం, అమానుషత్వం పొరలు పొర లుగా పేరుకుపోయి మనసురాయి అయిపోతుంది సీతా. ఈ భూమ్మీద బతికేహక్కు మనకే కాదు, మన చుట్టూ మనకన్నా ముందు నుండీ జీవిస్తున్న జీవాలకీ ఉందని మనిషి ఎప్పుడు గుర్తిస్తాడో అప్పుడు మాత్రమే వాడు నాగరికుడవుతాడు.

రోజూ పాలు తాగి పోవడం అలవాటైన పిల్లి. ఇంక కొంప వొదిలిపోదని భయపడ్డావు కదా సీతా. పిల్లివాటా పిల్లికి ఇచ్చేస్తే అదెందుకు కిటికీలు దూరుతుంది దొంగలా. తనవాటా తనకి దక్కకపో వడం వల్లేగా. లోకంలో జరిగే పోరాటాలూ, ఘర్ష ణలూ అన్నీ వాటాల పంపకంలో చేసే తేడాలూ, మోసాలవల్లేగా. పాండవుల వాటా పాండవులకి ఇవ్వడానికి కౌరవులు నిరాకరించినందుకేగా కురుక్షే త్రంలో లక్షలమంది కొట్టుకు చచ్చింది. వలస దేశాల దోపిడీ సొమ్ములో వాటాలు కుదరకేగా ప్రపంచ యుద్ధాలు జరిగి కోట్లమంది బలి అయింది. ఐనా చరిత్ర నుంచి ఏమీ గుణపాఠాలు నేర్చుకోం. ఆ విషయాలు వదిలెయ్. రైలుపెట్టెలో కాస్త సర్దుకుని కూర్చుని ఎక్కేవాడికి చోటిచ్చినట్టే ఈ కొంపలో దానికీ కాస్త చోటిస్తే మన ఖజానాలు కరిగి పోవుగా. యెటూ పిల్లలు లేని కొంపే. ఇల్లె ప్పుడూ సందడిగా వుండాలంటావ్. బిక్కుబిక్కు మంటూ నిశ్శబ్దంగా వుంటే భరించలేనంటావ్. సందడికి పిల్లలు అయితే ఏమిటి - పిల్లులు అయితే యేమిటి?


యెలా వున్నావురా నాన్నా అంటూ నువ్వు పిల్ల లకి ఫోన్ చేయడం, వాళ్ళు - వర్కులో బిజీగా వున్నాను, తర్వాత నేనేచేస్తాలే అంటూ కట్ చేసె య్యడం, నీ మనసు చివుక్కుమని నీ కళ్ళల్లో తిరిగిన నీళ్ళు నాకు కనిపించకుండా ముఖం చాటు చేసు కోడం నాకు తెలియదనుకుంటున్నావా సీతా? మన కడుపులు మాడ్చుకుని, అవసరాలూ సరదాలూ అన్నీ చంపుకుని అతిగా పిల్లల్నిప్రేమిస్తే చివరికి ఏమైంది? మనం ఎలా వుంటున్నామో పలకరించే తీరుబడీ, పలకరించాలనే ఇచ్ఛా వాళ్ళకి కరువ య్యాయి. గోరుముద్దలు తిని పెరిగిన పిల్లలకి కృత జ్ఞత తెలియక పోవచ్చుగానీ, ఈ పిల్లికూనలకి తెలుసు. చేరదీసి కాసిని పాల చుక్కలు పోసినం దుకు ఈ కూనలు నావొడిలో కెక్కి నన్నెలా నాకుతు న్నాయో చూడు. నిన్నటిదాకా నన్నో పరమ శత్రు వుగా చూసిన పిల్లి ఒక్కసారి నన్ను నమ్మగానే దాని




మిగతా 26వపేజీలో.....



# వస్తు గుణదీపిక






**యూకలిప్టస్ ఆయిల్:** ఈ తైలాన్ని ఒక జాతి చెట్ల ఆకుల నుండి తయారు చేస్తారు. ఘాటుగా సువాసనగా ఉంటుందిది. దీనిని శరీరంపై రాసుకుంటే చిమ చిమలాడుతుంది. దీనిని గుడ్డ మీద వేసి వాసన చూస్తే పడిశ భారం, ఊపిరి తిత్తుల్లో గల ఇబ్బంది, దగ్గూ అణగిపోతాయి. దీనిని నొప్పి ఉన్న చోట రాసి, వేడి నీటి గుడ్డతో కాపడం పెడితే నొప్పి, వాపు పోతాయి. కణతలకు రాసుకుంటే నొప్పి, శిరోభారం తగ్గుతాయి. ఈ చెట్ల ఆకులను నీళ్ళలో వేసి కాచి, ఆ నీటితో స్నానం చేస్తే జ్వరం, వంటి నొప్పులు, పడిశం తగ్గు ముఖం పడతాయి. ఈ తైలంతో మర్దన చేసుకుంటే వాత, మేహ, కీళ్ళ, నరాల నొప్పులూ పోతాయి.



**రాచ ఉసిరి కాయ:** పులుపు, తీపి, వగరు రుచుల్ని కలిగి ఉంటుంది. చలువ జేస్తుంది. రుచి పుట్టిస్తుంది. సర్వ మేహాలను, సర్వ పైత్యాలను, దాహాన్ని, తాపాన్ని అణచి వేస్తుంది. దీని వేరు రసం మూత్రాన్ని జారీ చేస్తుంది. వీటిని ఊర వేసి తింటే నీరూరి, దాహం తగ్గుతుంది. రుచి కలుగుతుంది.



**రాతి ఇల్లు:** రాతి ఇంటిలో ఉండడం వలన చలి, ఎండ బాధలు ఉండవు. మనోద్రేకం, కఫాలు అణగిపోతాయి. పైత్యం చేస్తుంది. జఠర దీప్తినిస్తుంది. స్థిరమయిన బుద్ధి కలుగుతుంది. అయితే సదా నివాస యోగ్యం కాదు.

**రాత్రివేళ వేడి నీరు తాగితే:** నిద్రించే ముందు వేడి నీరు తాగితే వాతం, కఫం, అరుచి పోతాయి. అన్నం జీర్ణం అవుతుంది. జఠరాగ్ని పెరుగుతుంది.



**రామ ఫలం:** దీనిని రాంబాళ ఫలమని కూడా అంటారు. తింటే దాహాన్ని, తాపాన్ని, శ్రమని, ఆకలిని పోగొడుతుంది. చలువజేస్తుంది. కఫ వాతాల్ని పెంచుతుంది. పొట్టకు భారంగా ఉండి, తలనొప్పిని కలిగిస్తుంది.

**రావి చిగుళ్ళు:** వెగటుగా ఉంటాయి. కఫ పైత్యాలను పోగొడతాయి. అతిసారాన్ని అరికడతాయి.



**రావిచెట్టు:** దీని చెక్క రసం లేదా కషాయం వగరు, తీపి, చేదు రుచుల్ని కలిగి ఉంటుంది. జ్వరం, మేహాల్ని అణచి వేస్తుంది. నోటి పూతను తగ్గిస్తుంది. ఈ రసంతో కురుపుల్ని కడిగితే త్వరలో మానుతాయి.

**రావి పండ్లు:** తియ్యగా ఉంటాయి. చలువజేస్తాయి. పైత్యం, చర్ది, అరుచిని పోగొడతాయి. ఈ పళ్ళను ఎండబెట్టి చూర్ణం చేసి పూటకు చిటికుడు చొప్పున రెండు పూటలా తీసుకోగలిగితే ఆస్మా తగ్గుతుంది. అలాగే ఈ చూర్ణాన్ని పంచదారలో కలిపి పాలతో తీసుకుంటే సంతాన యోగ్యత కలుగుతుంది. పురుషులకు వీర్య వృద్ధినిస్తుంది.



**రేగు పళ్ళు:** పుల్లగా తియ్యగా ఉంటాయి. చలువజేసి ఆర్చుతాయి. బిగదీస్తాయి. వాతాన్ని, మేహాన్ని, మూలవ్యాధిని పోగొడతాయి. మంచి రక్తాన్నిస్తాయి. కాంతిని, బలాన్ని కలుగజేస్తాయి. ఆలస్యంగా జీర్ణమవుతాయి. గొంతును బొంగురు చేస్తాయి. కఫ, పైత్యాలను పెంచుతాయి.

**లవంగ నూనె:** కారంగా ఉంటుంది. బలాన్ని, ఇంద్రియ పుష్టిని కలిగిస్తుంది. వాత పైత్యాలను, శ్లేష్మాలను, దగ్గును హరిస్తుంది. అజీర్ణాన్ని, కడుపు నొప్పిని పోగొడుతుంది. పళ్ళు గట్టిపడేలా చేస్తుంది. పుప్పి పంటి బాధను, చిగుళ్ళ వాపును పోగొడుతుంది.

–నీలకన్థాచార్య

ప్రతివారం మీకోసం ప్రత్యేకం

24వ పేజీ తరువాయి....

ప్రవర్తన ఎలా మారిపోయిందో చూడు – పిల్లల్ని పట్నంలో మంచిహాస్టల్లో చేర్పించి నిశ్చింతగా తన వూరి కిపోయే పల్లెటూరి తండ్రిలా కూనల్ని నాకొదిలేసి తన తిరుగుళ్ళకి పోయింది! ఈ వయసులో పిల్లలు లేక బోసి పోయిన కొంపని పిల్లులు భర్తీచేసి బోర్ కొట్టకుండా ఆనందాన్నివ్వడం అదృష్టంగా భావించాలి సీతా.

ఈ పిల్లిపిల్లల్తో మన పాల బడ్జెట్ పెరిగిపోతుందని భయపడుతున్నావా? ఇంక నేను నా టీలు, సిగరెట్లూ మానేస్తాను, సరేనా? ఏమీ మాట్లాడవేం సీతా? నా మాట మీద నమ్మకం లేదా?''

సీత నా వంక ఎప్పుడు చూసెరగని ఎవరో కొత్త వ్యక్తిని చూసినట్టు వింతగా చూసి యేమీ మాట్లాడకుం డానే లోపలికి వెళ్ళిపోయింది. నేను చేసిన పని సీతకి నచ్చినట్టు లేదు. నా లెక్చర్ సీతని వొప్పించలేక పోయింది. లోకంలో యే మొగుడుకైనా అతి కష్టమైన పని తన వాదం రైటని పెళ్ళాం చేత వొప్పించడవే కదా అనుకుంటూ నా రాతల్లో తలదూర్చాను.

***

మర్నాడుదయం సైకిల్ పాలబ్బాయి గోపాలం పాలండీ! అని కేకవేస్తే – సీత ఈ రోజు నుండి మరో ముప్పావు యెగస్ట్రా పొయ్యవోయ్ గోపాలం అంది. సీత పొదుపు ఎరిగిన గోపాలం ఆశ్చర్యంగా – పండక్కి సుట్టాలు గానీ వొచ్చారేటండి? అన్నాడు.

అవునోయ్, ప్రిన్సిపాల్ గారి దగ్గిరి చుట్టవొకావిడ నలుగురు పిల్లల్తో దిగబడింది. అత్తారింటివైపు బంధు వులు గదా – అతిథి మర్యాదలకి లోటు చేయగూడ దుగా'' అంది ముసిముసిగా నా వొంక చూసి నవ్వుతూ.

సీత టీ కప్పు తీసుకొచ్చి నా రైటింగ్ పాడ్ మీద పెడుతూంటే – ''ఇంక టీ తాగనన్నానుగా'' బింకంగా అన్నాను పొగలు కక్కుతున్న కప్పు వంక ఆశగా చూస్తూ.

''చేసార్లెండి మహాత్యాగం, తాగండి! హృదయం నీకేగానీ నాకు లేదనుకున్నావా సీతా రావుడూ?'' అంటూ సీత నా కుర్చీ వెనుక నిలబడి నా బట్టతల నిమురుతుంటే, పాలు తాగడం పూర్తి చేసిన పిల్లికూ నలు నా వొళ్లే కెక్కుతుంటే నాకెంతో తృప్తిగా, ఆనం దంగా ఈ సీతలు ఎంత మంచి వాళ్లు అనిపించింది.

పిల్లి కనిపించగానే దానిమీద విసరడానికని ప్రత్యే కంగా నా పడక్కుర్చీ పక్కనే రెడీగా పెట్టుకున్న సన్నటి రూళ్ళ కర్రని చూపిస్తూ – దీన్ని బయట భోగిమంటల్లో వేసెయ్యి సీతా, శాంతి పతాకం ఎగరేసాకా ఆయు ధాల్తో యేం పని? దాంతోబాటు ఇంకా పనికిరానివే మైనా వుంటే చూసి భోగిమంటల్లో వేసెయ్'' అన్నాను టీ సేవిస్తూ దర్జాగా.

సీత హుషారుగా అలాగే అంటూ రూళ్ళ కర్రతో బాటు నా కథల కట్టల్నీ చుట్టబెట్టి తీసుకుపోతూంటే నోరెళ్ళబెట్టి నా పతివ్రత వంక చూస్తుండి పోయాను!

(....ఇనుప తెరల్లేని హృదయాలకి)

రచయిత సెల్ నెం: 94901 69068